క్లుప్తంగా

నర్సాపూర్‌లో 8 పరీక్ష కేంద్రాలు



పరీక్ష కేంద్రంలో వసతులను పరిశీలిస్తున్న ఆర్డీఓ శ్రీనివాసులు

నర్సాపూర్: జూలై 1వ తేదీన నిర్వహించతలపెట్టిన గ్రూప్–4 పరీక్షకు నర్సాపూర్‌లో ఎనిమిది కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆర్డీఓ శ్రీనివాస్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలోని విష్ణు స్కూల్, గిరిజన గురుకుల పాఠశాల కాలేజీ, డాన్ బాస్కో స్కూల్, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎల్లంకి కాలేజీ, లిటిల్ ఫ్లవర్ స్కూల్, పీఎస్ఆర్ స్కూల్, నందిని పాఠశాలలో గ్రూప్–4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. కాగా పరీక్ష కేంద్రాలను పరిశీలించినట్లు ఆర్డీఓ తెలిపారు.

నేడు జిల్లా ఆస్పతికి ఎమ్మెల్యే

మెదక్ మున్సిపాలిటీ: ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి శనివారం ఉదయం 10:30 గంటలకు మెదక్ జిల్లా ఆస్పత్రిని సందర్శించనున్నట్లు శుక్రవారం అధికారులు తెలిపారు. ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన నూతన ఆధునిక యంత్రాలను ప్రారంభిస్తారన్నారు.

సన్మానం



విద్యార్థులను సన్మానిస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్

రామాయంపేట(మెదక్): నవోదయకు ఎంపికైన రామాయంపేటకు చెందిన ఐదుగురు విద్యార్థులను శుక్రవారం మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ సన్మానించారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, నాయకులు చంద్రపు కొండల్‌రెడ్డి, సరాపు స్వరాజ్, తదితరులు పాల్గొన్నారు.

లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్‌గా రవీందర్‌గౌడ్



రామాయంపేట(మెదక్): లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్‌గా రామాయంపేటకు చెందిన స్నేహబంధు క్లబ్ సభ్యుడు ఐరేని రవీందర్‌గౌడ్ ఎంపికైనారు. ఈమేరకు హైదరాబాద్‌లో సోమవారం జరిగిన క్లబ్ సమావేశంలో ఆయనను ఎన్నుకున్నారు. రవీందర్‌గౌడ్ ఆధ్వర్యంలో క్లబ్ ద్వారా విరివిగా సేవా కార్యక్రమాలు కొనసాగించినందుకు ఆయనకు ఈ అవార్డు లభించింది. తన బాధ్యలను సక్రమంగా నిర్వర్తించడంతో పాటు సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆయన పేర్కొన్నారు.

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

శివ్వంపేట(నర్సాపూర్): బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి అన్నారు. మండలంలోని దొంతి గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ లాయక్ కొడుకు కైఫ్ 6 రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స అనంతరం ఇంటికి వచ్చారు. శుక్రవారం అతన్ని పరామర్శించి ధైర్యం చెప్పారు. ఇదే గ్రామంలో ఇబ్బందుల్లో ఉన్న పలు కుటుంబాలను పరామర్శించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు యాదగౌడ్, హన్మంతరెడ్డి, శ్రీశైలం, విరేశ్, ఆంజనేయులు, బాబురావు, అశోక్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి ఉన్నారు.

విఠలేశ్వరాలయంలో పూజలు

పెద్దశంకరంపేట(మెదక్): పేటలోని రుక్మిణీవిఠలేశ్వరాలయంలో ఉత్సవాలు కొనసాగుతున్నాయి. శనివారం ఆలయంలో హోమంతో పాటు ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఆలయ కమిటీ సభ్యులు శ్రీహరి, వెంకటేశం, సాయిరాం, ప్రవీణ్,రాజేష్, శ్రీనివాస్, నరేష్, రాజు, భాస్కర్ పాల్గొన్నారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం



స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పాపన్నపేట(మెదక్): మండలంలోని నాగసాన్‌పల్లిలో శుక్రవారం శ్రీదేవి భూదేవి సహిత అనంతపద్మనాభ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారి కల్యాణం నిర్వహించారు. అర్చకులు రమశర్మ, శ్రీనివాస్‌శర్మ, శంకర్‌శర్మ, శ్రీనాథ్‌శర్మ, సర్పంచ్ సంజీవరెడ్డి, నాయకులు నర్సింలుగుప్తా, జితేందర్‌రెడ్డి, నారాయణగుప్తా, గ్రామస్తులు పాల్గొన్నారు.

కాల్వలోకి కెమికల్ వ్యర్థాలు



పరిశ్రమ నుంచి విడుదలవుతున్న కలుషిత జలం



పరిశ్రమ ఆవరణలో పడిన యాసిడ్ సాల్ట్‌ని చూపుతున్న దృశ్యం

శివ్వంపేట(నర్సాపూర్): కెమికల్ పరిశ్రమ నుంచి ఇష్టారాజ్యంగా వ్యర్థాలు బయటకు వదులుతుండడంతో చెరువు నీరు కలుషితం అవుతున్నాయి. మండల పరిధిలోని నవాబుపేటలోని ఫ్లెమింగ్ పరిశ్రమకు సంబంధించి వ్యర్థాలు బయటకు వదులుతున్నారని గ్రామస్తులు, రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... వర్షాలను ఆసరాగా చేసుకొని పరిశ్రమ నుంచి కెమికల్ వ్యర్థాలు వదులుతుండడం వల్ల సమీప బోరుబావుల నీరు కలుషితం అవుతుందని అన్నారు. శుక్రవారం ప్రమాదభరితమైన యాసిడ్ సాల్ట్ పరిశ్రమ ఆవరణలో వేయడం పై బీజేపీ నాయకులు హరిగౌడ్, నాగరాజు, రహీంఖాన్, రవి, భాస్కర్‌లు పరిశ్రమ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పరిశ్రమ ఆవరణలో వేసిన యాసిడ్ సాల్ట్‌ని పరిశీలించారు.

వ్యర్థాలు వదలడం లేదు

ఈ విషయమై పరిశ్రమ ఎండీ రామ్‌కుమార్‌ను వివరణ కోరగా...ఫ్లేమింగ్ పరిశ్రమ నుంచి ఎలాంటి కెమికల్ వ్యర్థాలు బయటకు వదలడం లేదని చెప్పారు. యాసిడ్ సాల్ట్ ఆవరణలో పడిన విషయం పై విచారణ చేస్తున్నామని, పీసీబీ నిబంధనల ప్రకారం వ్యర్థాలను డంపింగ్ కేంద్రాలకు పంపిస్తున్నట్లు తెలిపారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేస్తున్న మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్



నర్సాపూర్: చెక్కులు అందజేస్తున్న సునీతారెడ్డి

రామాయంపేట(మెదక్): సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు మున్సిపల్ చైర్మన్ జితేందర్‌గౌడ్ శుక్రవారం అందజేశారు. మున్సిపాలిటీ పరిధిలోని కోమటిపల్లి తండాకు చెందిన ఇద్దరి లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఈ నిధులు మంజూరయ్యాయి. దీంతో వారికి చెక్కులను మున్సిపల్ చైర్మన్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ బాదె చంద్రం, మున్సిపల్ కౌన్సిలర్ నాగరాజు, కార్యాలయ సిబ్బంది ఉన్నారు.

నర్సాపూర్: అనారోగ్యానికి గురైనప్పుడు వైద్యం చేయించుకునేందుకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఉపయోగపడుతుందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి చెప్పారు. ఆమె శుక్రవారం నియోజవకర్గంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆమె వెంట పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నివాళి



మృతుడి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని మిర్జాపల్లి గ్రామ బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మాజీ ఉపసర్పంచ్ బక్కన్నగారి నర్సింహారెడ్డి మృతి చెందాడు. దీంతో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి గ్రామానికి చేరుకొని ఆయన మృత దేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు. ఆమె వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పట్లోరి రాజు, రైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్‌లు అంజిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల నాయకులు ప్రభాకర్, సుధాకర్ పాల్గొన్నారు.

పాఠశాల తనిఖీ



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మి

చిన్నశంకరంపేట(మెదక్): మండలంలోని అంబాజిపేట ప్రాథమిక పాఠశాలను ఎంపీపీ అధ్యక్షురాలు ఆవుల భాగ్యలక్ష్మి ఆకస్మిక తనిఖీ చేశారు. శుక్రవారం మండలంలోని అంబాజిపేట గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పాఠశాలలు ప్రారంభమైన తర్వాత విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో సమయ పాలన పాటించడంతో పాటు విద్యార్థులకు మెరుగైన బోధన అందించాలని కోరారు.

కార్మికుల సమ్మె నోటీసు అందజేత



శివ్వంపేటలో ఎంపీడీఓకు సమ్మె నోటీసు అందజేస్తున్న కార్మికులు

మనోహరాబాద్(తూప్రాన్): గ్రామ పంచాయతీలో పని చేస్తున్న మల్టీ పర్పస్ వర్కర్స్ వేతనాలు పెంచి, సమస్యలు పరిష్కరించే వరకు తాము పోరాటం చేస్తామని గ్రామ పంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ అన్నారు. శుక్రవారం పంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోరుతూ సమ్మె నోటీసును మనోహరాబాద్ ఎంపీడీఓ యాదగిరిరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యల పరిష్కారం కోసం కార్మికులు జులై 6 నుంచి తమ పనులు ఆపేసి సమ్మెబాట పట్టనున్నారని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు స్వామి, భాస్కర్ తదితరులున్నారు.

శివ్వంపేట(నర్సాపూర్): పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం అయ్యిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి అన్నారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని పలుమార్లు ప్రభుత్వంకు విజ్ఞప్తి చేసినప్పటికి స్పందించడం లేదన్నారు. సమ్మెకు సంబంధించి ఎంపీడీఓ నవీన్‌కుమార్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మండల పంచాయతీ కార్మికులు ఉన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ గ్రామాల గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీడీఓ గణేశ్‌రెడ్డికి సమ్మె నోటీసు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి నర్సమ్మ, సీఐటీయూ జిల్లా కోశాధికారి మల్లేశం, లక్ష్మణ్, శేఖర్, దానయ్య, మల్లేశం, యాదయ్య, చంద్రమ్మ, అర్జయా, దుర్గయ్య, నాగరాజు, రాములు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు చేయూత



బస్‌పాస్‌లు అందజేస్తున్న జెడ్పీటీసీ మహేశ్‌గుప్తా

శివ్వంపేట(నర్సాపూర్): మండలంలోని దివ్యాంగులకు ఉచిత బస్ పాస్‌లను జెడ్పీటీసీ పబ్బ మహేశ్‌గుప్తా అందజేశారు. జెడ్పీటీసీ సొంత ఖర్చులతో దివ్యాంగులకు ఆర్టీసీ బస్‌పాస్‌లు ఇచ్చేందుకు ముందుకు రావడంతో శుక్రవారం మేడ్చల్ డిపో మేనేజర్ సుధాకర్ ఆదేశాల మేరకు శివ్వంపేట పంచాయతీ కార్యాలయం వద్ద సిబ్బంది శిబిరం ఏర్పాటు చేశారు. 285 మంది పాస్‌ల కోసం దరఖాస్తు చేసుకోగా జెడ్పీటీసీ వారికి సంబంధించి డబ్బులు ఆర్టీసీకి చెల్లించి పాస్‌లు ఇప్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్‌గౌడ్, ఆర్టీసీ సిబ్బంది మహేశ్‌కుమార్, వెంకట్, పైసం యాదగిరి, శ్రీనివాస్, మాలి తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ సెల్ పట్టణ అధ్యక్షుడిగా సోహైల్



మెదక్ మున్సిపాలిటీ: బీఆర్ఎస్ పార్టీ మెదక్ పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షుడిగా ఖాజా సోహైల్ మోహినొద్దీన్ నియామకమయ్యారు. ఈ మేరకు ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి నియామక ఉత్తర్వులు జారీ చేసినట్లు పార్టీ పట్టణాధ్యక్షుడు గంగాధర్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా సోహైల్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

లక్ష్యం దిశగా ముందుకు సాగాలి



విద్యార్థులతో మాట్లాడుతున్న సక్రుబాయి

చిలప్‌చెడ్(నర్సాపూర్): విద్యార్థులు ఉన్నతంగా చదివి, తమ లక్ష్యం సాధించే దిశగా ముందుకు సాగాలని కైలాస్ సత్యార్థి ఫౌండేషన్ సెంటర్ ఫర్ యాక్షన్ రిసెర్చ్ పీపుల్స్ డెవలప్‌మెంట్ కోఆర్డినేటర్ సక్రుబాయి అన్నారు. శుక్రవారం ఆమె మండల కేంద్రం చిలప్‌చెడ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హెచ్ఎం విఠల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా, లైంగిక వేధింపులు తదితర విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సక్రుబాయి మాట్లాడుతూ.. బాల్య వివాహాలు చేస్తే అనారోగ్య సమస్యలు తలెత్తుయని తెలిపారు. పిల్లల అక్రమ రవాణా, అమ్మకాలు చేస్తే శిక్షకు గురవుతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది రమేశ్, ఆదినారాయణ, ఫౌండేషన్ సిబ్బంది శ్రీనివాస్, దుర్గమణి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్ షాపుల్లో తనిఖీ

సాక్షి ఎఫెక్ట్



అల్లాదుర్గంలో ఫర్టిలైజర్ షాపు తనిఖీ చేస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు

అల్లాదుర్గం(మెదక్): గడ్డి మందు కొంటేనే యూరియా అనే శీర్షికతో శుక్రవారం సాక్షి దినపత్రికలో వార్త ప్రచురితమైంది. ఈ వార్తకు స్పందించిన వ్యవసాయాధికారులు అల్లాదుర్గం మండలంలోని ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, రికార్డులను పరిశీలించారు. ఎరువుల ధరల విక్రయాలపై రైతులను అడిగి తెలుసుకున్నారు. ఎరువులు, పెస్టిసైడ్ మందులు విక్రయించిన రైతులకు ఇచ్చిన రశీదులపై రైతుల సంతకాలు లేవు. ఎరువుల దుకాణాల వద్ద స్టాక్ బోర్డులు, ధర పట్టికలు లేక పోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పెద్దశంకరంపేట డివిజన్ ఏడీఏ రాంప్రసాద్ మాట్లాడుతూ.. అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి రాజేశ్ ఉన్నారు.

కౌడిపల్లి(నర్సాపూర్): మండలంలోని వెంకట్రావ్‌పేటలో ఎరువుల దుకాణాన్ని మండల వ్యవసాయ అధికారి స్వప్న తనిఖీ చేశారు. వెంకట్రావ్‌పేట్‌గేట్ వద్ద గల శ్రీమార్కండేయ ఎరువులు దుకాణంలో విత్తనాలు, ఎరువుల రికార్డులు, స్టాక్‌ను పరిశీలించారు.డీలర్‌బాలరాజు పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



చిట్కుల్‌లో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న బీజేపీ నాయకులు

చిలప్‌చెడ్(నర్సాపూర్): గ్రామీణ స్థాయిలో బీజేపీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషి అవసరమని చిలప్‌చెడ్ మండలం స్వల్పకాల విస్తారక్ సీతారాం అన్నారు. శుక్రవారం ఆయన మండల బీజేపీ నాయకులతో కలసి చిలప్‌చెడ్ మండలం చిట్కుల్ గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బీజేపీ నర్సాపూర్ నియోజకవర్గ కన్వీనర్ మల్లేశ్‌గౌడ్, మండలాధ్యక్షుడు దశరథ్, క్యాదర్శి శ్రీకాంత్‌గౌడ్, నాయకులు నగేష్‌యాదవ్, సత్యనారాయణ, సత్యం, భిక్షపతి, ఆంజనేయులు, శేఖర్, ఆశోక్ పాల్గొన్నారు.

కొల్చారం(నర్సాపూర్): మండలంలోని ఎనగండ్ల గ్రామంలో నిర్వహించిన ఇంటింటికి మహా జనశక్తి అభియాన్ లో పాల్గొన్న వారు పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు రమేశ్‌గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు దయాకర్ గౌడ్, ఎనగండ్ల శక్తి కేంద్రం ఇన్‌చార్జ్ సిద్ది రాంరెడ్డి, బూత్ అధ్యక్షుడు జనార్దన్ గౌడ్, సూర్య ప్రకాష్ రెడ్డి, సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అల్లాదుర్గం(మెదక్): బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిందని, ప్రధాని మోదీ ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మాజీ జెడ్పీ చైర్మన్ బాలయ్య అన్నారు. శుక్రవారం అల్లాదుర్గంలో బీజేపీ సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. మండల బీజేపీ నాయకులు రాములు, బ్రహ్మం, భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంతలను పూడ్చరూ



గుంతలను చూపుతున్న ప్రజలు

మెదక్ జోన్: అదనపు తరగతి గది నిర్మాణం పేరుతో తీసిన గుంతలను వెంటనే పూడ్చివేయాలని ఘనాపూర్ మండల కేంద్రానికి చెందిన పలువురు విద్యార్థులు శుక్రవారం ఆందోళన చేశారు. ఇందుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. హవేలీ ఘనాపూర్ మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల మైదానంలో కొన్ని నెలల క్రితం పాఠశాల భవన నిర్మాణానికి ఓ కాంట్రాక్టర్ గుంతలు తీసి వదిలేశారు. ప్రస్తుతం ఆ గుంతల్లో నీరు నిండి ప్రమాదకరంగా మారాయి. ఆ గుంతలను వెంటనే పూడ్చాలని గ్రామానికి చెందిన పలువురు యువకులు నిరసన వ్యక్తం చేశారు. అలాగే పాఠశాల మైదానంలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించి భారీ వృక్షాలను సైతం తీసివేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిచో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పోచెందర్, అభిరామ్, నాగరాజు, వేణు, శ్రీకాంత్, చేతన్, ప్రసాద్, శివ, దుర్గేశ్ తదితరులు ఉన్నారు.

'అనుమానితులుంటే సమాచారమివ్వాలి'

మనోహరాబాద్(తూప్రాన్): ఎవరైనా అనుమానితులుంటే తమకు సమాచారమివ్వాలని తూప్రాన్ సీఐ శ్రీధర్ అన్నారు. శుక్రవారం మండలంలోని లింగారెడ్డిపేట్ గ్రామంలో శుక్రవారం రాత్రి సీఐ ఆధ్వర్యంలో కార్డన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా సరైనా ధ్రువీకరణ పత్రాలు లేని 24 బైక్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఎస్ఐ సందీప్‌రెడ్డి, తూప్రాన్, వెల్దుర్తి, శివ్వంపేట్ ఎస్ఐలు సంతోష్‌కుమార్, మహేందర్‌గౌడ్, రవికాంత్‌రావు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల మృతికి సంతాపం

రామాయంపేట(మెదక్): రామాయంపేటకు చెందిన విశ్రాంత ఉద్యోగులు వల్లకాటి బాల్‌రాజ్, కందుకూరి రాజ్యలక్ష్మి మృతిపై మండల పెన్షనర్ల సంఘం ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. మండల పెన్షనర్ల సంఘం మండల శాఖ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో శుక్రవారం సమావేశమైన వారు మౌనం పాటించి సంతాపం వ్యక్తం చేశారు. శంకర్, ఇతర సభ్యులు నారాయణ, బాల్‌నర్సయ్య, లక్ష్మయ్య, నాగేశ్వర్‌రావు, శ్రీరాములు, లింబాద్రి, సిద్ధిరాంరెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **ఆర్థిక సాయం**

వెల్దుర్తి(తూప్రాన్): మండల పరిధిలోని కుకునూర్ గ్రామంలోని బుడగజంగాల కాలనీకి చెందిన డొక్క జ్యోతి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. తూప్రాన్ ఏరియా ఆస్పత్రిలో ల్యాప్రోస్కోపి చేయించుకున్న అనంతరం పరిస్థితి విషమించడంతో గాంధీ ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. బాధిత కుటుంబ సభ్యుల ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉండడంతో జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్ విషయాన్ని ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ద్వారా రాష్ట్ర మంత్రి హరీశ్ రావుకు వివరించారు. దీంతో మంత్రి చొరవతో మృతురాలి కుటుంబానికి ప్రభుత్వం తరఫున రూ.4లక్షలు మంజూరయ్యాయి. ఇందుకు సంబంధించిన పత్రాలను శుక్రవారం జెడ్పీటీసీ రమేశ్‌గౌడ్, డాక్టర్ సౌజన్య, ఎస్ఐ మధుసూదన్‌గౌడ్‌తో కలిసి మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

◆ **విజయవంతం చేయాలి**

చేగుంట(తూప్రాన్) మేరాబూత్ సబ్‌సే మజ్‌బూత్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీజేపీ మండల విస్తారక్ కేఎస్ సుభాష్ అన్నారు. మండల కేంద్రం చేగుంటలో శుక్రవారం బీజేపీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించి బూత్ స్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై విస్తారక్ సూచనలు చేశారు. బూత్‌ల వారీగా ఇన్‌చార్జ్‌ల వివరాల పత్రాలను మండలాధ్యక్షుడు భూపాల్ విస్తారక్‌కు అందించారు. కార్యక్రమంలో సంతోష్‌రెడ్డి, సాయి, చంద్రశేఖర్, మహేశ్, నర్సింలు, రమేశ్ తదితరులు ఉన్నారు.

◆ **పరామర్శ**

నర్సాపూర్ రూరల్: మండలంలో వివిధ కారణాలతో ఇద్దరు మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి, రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీతారెడ్డి వేర్వేరుగా పరామర్శించారు.

◆ **ఆస్పత్రి ఇన్‌చార్జ్‌గా డాక్టర్ గురుకృష్ణ**

నర్సాపూర్: వ్యక్తిగత అవసరాల నిమిత్తం సెలువులో వెళ్తున్నానని నర్సాపూర్ ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి ఇన్‌చార్జ్ సూపరింటెండెంట్ డాక్టర్ మిర్జా నజీంబేగ్ శుక్రవారం చెప్పారు. ఇకపై ఆస్పత్రి సూపరింటెండెంట్‌గా డాక్టర్ గురుకృష్ణ వ్యవహరిస్తారని డాక్టర్ మిర్జానజీంబేగ్ వివరించారు.

◆ **4న క్రీడాకారుల ఎంపిక**

మనోహరాబాద్(తూప్రాన్): తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలో 4, 5వ తరగతిలో ప్రవేశానికి ఈ నెల 4న మనోహరాబాద్ మండల స్థాయి క్రీడాకారులను ఎంపిక చేయనున్నట్లు మనోహరాబాద్ మండల ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి వెంకటస్వామి శుక్రవారం తెలిపారు. మండలంలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులు, పీఈటీలతో మండల కేంద్రంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తమ పాఠశాలలో చదవుతున్న 4, 5వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎంపిక ఉండనున్నదన్నారు. సమావేశంలో హెచ్ఎంలు, పీఈటీలు శ్యాం సుందర్ శర్మ, మంజుల, జ్యోతి తదితరులున్నారు.

◆ **సన్మానం**



చేగుంట(తూప్రాన్): తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన చేగుంట ప్రాథమిక ఆరోగ్యకేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనీల్‌కుమార్‌ను ఆస్పత్రి సిబ్బంది శుక్రవారం సన్మానించారు. తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ఫౌండర్ కత్తి జనార్దన్ అధ్యక్షతన జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోగా.. చేగుంట పీహెచ్‌సీలో విధులు నిర్వర్తిస్తున్న అనీల్ కుమార్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. పీహెచ్‌సీ సిబ్బంది పావని, పగడయ్య, నర్సింలు, కిరణ్‌కుమారి, నరేష్ ఉన్నారు.

◆ **మాజీ సర్పంచ్ మృతి**

నర్సాపూర్: నర్సాపూర్ మాజీ సర్పంచ్ హెచ్.నర్సింగ్‌రావు(85)అనారోగ్యంతో శుక్రవారం ఉదయం మృతి చెందాడని మృతుడి కుమారుడు రమణరావు చెప్పారు.